United International Journal of Multidisciplinary Research (UIJMR)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
ISSN: 3048-6726 www.uijmr.in Impact Factor: 6.934 (SJIF) Vol-2,Issue-4 ;Dec),2025

సింధుతాయి సపకల్ - బాధను ప్రేమగా మార్చిన మాతృమూర్తి సేవపై ఒక సామాజిక-సాంస్కృతిక అధ్యయనం

డాక్టర్. కె. కృష్ణమూర్తి

Head Department of Telugu. MVS government Degree college Mahbubnagar.

Article Received:18-11-2025 Article Modified:28-11-2025
Article Accepted:30-11-2025 Article Published:30-11-2025
DOI:10.37854/UIJMR.2025.2.4.495

1.సారాంశం (Abstract)

ఈ పరిశోధన వ్యాసం పద్మశ్రీ సింధుతాయి సపకల్ (1948-2022) జీవితాన్ని, సేవా నిరతిని సామాజిక శాస్త్ర దృష్టికోణంలో విశ్లేషిస్తుంది. పేదరికం, బాల్యవివాహం, కుటుంబ నిరాదరణ, నిరాశ్రయత వంటి తీవ్ర ప్రతికూల పరిస్థితుల నుంచి ఎదిగి, ఆమె వేలాది మంది అనాథ పిల్లలకు 'మాయి'గా ఎలా మారారో ఈ వ్యాసం పరిశీలిస్తుంది. ఆమె జీవితం కేవలం వ్యక్తిగత త్యాగ గాథ మాత్రమే కాదు, భారతదేశంలో అనాథ సంరక్షణ, బాలికా విద్య, మహిళా హక్కులు, గిరిజన పునరావాసం వంటి అంశాలపై ఒక వ్యవస్థాగత నమూనా అని ఈ పరిశోధన నిరూపిస్తుంది. ద్వితీయాధారాల విశ్లేషణ ద్వారా ఆమె సేవా నమూనాలోని మానవతా విలువలు, సమానత్వ భావన, విద్యా ప్రాధాన్యతలను గుర్తించడం ఈ వ్యాసం ప్రధాన ఉద్దేశం.

కీలక పదాలు: సింధుతాయి సపకల్, అనాథ సంరక్షణ, మాతృత్వం, మానవతావాదం, మహిళా సాధికారత, సామాజిక సేవ, బాలికా విద్య

2. పరిచయం

భారతీయ సమాజంలో సేవ అనేది ఒక సంప్రదాయం. కానీ సింధుతాయి సేవ సంప్రదాయానికి భిన్నమైనది. అది అనుభవం నుంచి పుట్టిన సేవ. ఆమె జీవితంలోని అత్యంత దుర్భర ఘట్టం - పశువుల పాకలో ప్రసవం, బొడ్డుతాడును రాయిమీద పెట్టి రాయితో కొట్టి తానే తెంచుకోవడం, శవాల సద్దులే తన ఆకలి ముద్దలు కావడం, వాటిపై కప్పిన గుడ్డలే తన శరీరంపై కప్పుకున్న దుప్పట్లు కావడం - ఇది ఒక సామాజిక పరిశోధకుడికి ఒక వ్యక్తి మానసిక పరివర్తనను అర్థం చేసుకోవడానికి కీలకమైన ఆధారం.

United International Journal of Multidisciplinary Research (UIJMR)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
ISSN: 3048-6726 www.uijmr.in Impact Factor: 6.934 (SJIF) Vol-2,Issue-4 ;Dec),2025

పేదరికంలో పుట్టిన ఒక మహిళ, నాలుగో తరగతి వరకే చదివిన ఒక మహిళ, భర్తచే గెంటివేయబడిన ఒక మహిళ చివరకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పద్మశ్రీ పొందడం అనేది కేవలం అదృష్టం కాదు. అది ఒక సామాజిక ప్రక్రియ. ఆ ప్రక్రియను అర్థం చేసుకోవడమే ఈ పరిశోధన లక్ష్యం.

3. పరిశోధన లక్ష్యాలు

1. సింధుతాయి జీవితంలోని ప్రతికూల పరిస్థితులు ఆమె సేవా దృక్పథాన్ని ఎలా రూపొందించాయో విశ్లేషించడం.

2. ఆమె అనాథ సంరక్షణ నమూనాలోని ప్రత్యేకతలను గుర్తించడం.

3. విద్య, సమానత్వం, మహిళా సాధికారతపై ఆమె కృషిని మదింపు చేయడం.

4. నేటి విద్యార్థులు, పరిశోధకులు, సామాజిక కార్యకర్తలకు ఆమె జీవితం నుంచి గ్రహించదగిన పాఠాలను సూచించడం.

4. పరిశోధన పద్ధతి (Methodology)

ఈ వ్యాసం గుణాత్మక పరిశోధన పద్ధతిపై ఆధారపడింది. ప్రాథమిక ఆధారంగా ఆమె జీవిత చరిత్ర, ఆమెపై వచ్చిన 'మీ సింధుతాయి సపకల్ బోల్తేయ్' చిత్రం, ప్రభుత్వ పురస్కారాల వివరాలు, వార్తా కథనాలు, ఆమె స్థాపించిన సంస్థల నివేదికలు పరిశీలించబడ్డాయి. ద్వితీయాధారాలను విశ్లేషణాత్మకంగా, వివరణాత్మకంగా అధ్యయనం చేసి, ఆమె జీవితాన్ని మూడు దశలుగా విభజించి విశ్లేషించడం జరిగింది.

5. విశ్లేషణ మరియు చర్చ

5.1 మొదటి దశ: బాధితురాలిగా సింధుతాయి (1948-1960)

1948 నవంబర్ 14న వార్ధా జిల్లాలో పేద పశువుల కాపరి కుటుంబంలో జన్మించిన సింధుతాయి చిన్నతనంలోనే లింగ వివక్షను ఎదుర్కొన్నారు. నాలుగో తరగతి చదువుతుండగానే 30 ఏళ్ళ వ్యక్తితో బాల్యవివాహం జరిగింది. వివాహం తరువాత గౌరవం, స్వేచ్ఛ లభించలేదు. పేద మహిళల కూలి కోసం గొంతెత్తినందుకు ఆమెపై కుట్రలు జరిగాయి. గర్భవతిగా ఉన్న సమయంలో భర్త ఇంటి నుంచి గెంటివేయడం ఆమె జీవితంలో కీలక మలుపు.

పరిశోధనా దృష్టిలో ఇది 'విక్టిమ్ నుంచి సర్వైవర్'గా మారే దశ. చాలామంది ఈ దశలోనే కుంగిపోతారు. కానీ సింధుతాయి ఈ బాధను తన సామాజిక చైతన్యానికి పునాదిగా మార్చుకున్నారు.

5.2 రెండవ దశ: మాతృత్వం వైపు పరివర్త : రైల్వే ప్లాట్‌ఫారంపై భిక్షాటన చేస్తూ తన బిడ్డను కాపాడుకుంటున్న సమయంలో ఆమె అనాథ పిల్లలను చూశారు. వారి కళ్ళలో తన బాధను చూశారు. "నా బాధ నాలోనే ఆగిపోకూడదు" అనే నిర్ణయం ఆమె జీవిత లక్ష్యాన్ని మార్చింది.

United International Journal of Multidisciplinary Research (UIJMR)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
ISSN: 3048-6726 www.uijmr.in Impact Factor: 6.934 (SJIF) Vol-2,Issue-4 ;Dec),2025

ఈ దశలో ఆమె తీసుకున్న అత్యంత ముఖ్యమైన నిర్ణయం - తన సొంత కూతురు మమతను పుణేలోని దగడూశేఠ్ హల్వాయి ట్రస్టుకు అప్పగించడం. సామాజిక శాస్త్ర పరిభాషలో ఇది 'సమానత్వ ఆధారిత మాతృత్వ నమూనా'. రక్తసంబంధం కంటే మానవ సంబంధం గొప్పదని ఆమె ఆచరణలో చూపారు. తాను అడుక్కున్న రొట్టెలో సగం పిల్లలకు పెట్టడం అనేది కేవలం దానం కాదు, అది ఒక ఆర్థిక పునఃపంపిణీ నమూనా.

5.3 మూడవ దశ: వ్యవస్థాగత సేవగా విస్తరణ (1986-2022)

1986లో వనవాసి గోపాలకృష్ణ బహుఉద్దేశీయ మండల్ స్థాపనలో ఆమె సేవ వ్యక్తిగత స్థాయి నుంచి సంస్థాగత స్థాయికి ఎదిగింది. సావిత్రీబాయి ఫూలే బాలికల వసతి గృహం, మమతా బాల సదన్, సన్మతి బాల నికేతన్, అభిమాన్ బాల భవన్ ద్వారా ఆమె ఆహారం, విద్య, వైద్యం అందించారు.

ఆమె నమూనాలో మూడు ప్రత్యేకతలు ఉన్నాయి:

అ) విద్యకు ప్రాధాన్యత - తాను నాలుగో తరగతితో ఆగిపోయిన బాధను పిల్లలు పడకూడదని ఆమె భావించారు. ఆమె పిల్లల్లో చాలామంది డాక్టర్లు, లాయర్లు, ఇంజినీర్లు, టీచర్లు అయ్యారు.

ఆ) సమగ్ర సంరక్షణ - కేవలం తిండి పెట్టడం కాదు, వివాహం చేసి స్థిరపడే వరకు బాధ్యత తీసుకోవడం.

ఇ) విస్తృత సేవ - పిల్లలతో పాటు గిరిజనుల పునరావాసం, మహిళల ఆత్మగౌరవం కోసం పోరాటం. బాలికల చదువే సమాజాన్ని మారుస్తుందని ఆమె నమ్మారు.

ఆమెకు లభించిన పురస్కారాలు - పద్మశ్రీ (2021), నారీ శక్తి పురస్కారం (2017), అహిల్యాబాయి హోల్కర్ అవార్డు (2010), మదర్ థెరిసా అవార్డు (2013), అహ్మదీయా ముస్లిం శాంతి పురస్కారం (2014), రియల్ హీరోస్ అవార్డు (2012), గౌరవ డాక్టరేట్ (2016) - ఆమె సేవకు సమాజం ఇచ్చిన అధికారిక గుర్తింపు. కానీ పరిశోధనా దృష్టిలో ఆమెకు అత్యంత గొప్ప గుర్తింపు - వేలాది మంది పిల్లలు ఆమెను 'మాయి' అని పిలవడం.

6. పరిశోధన ఫలితాలు

1. కష్టం అనేది మనిషిని కుంగదీయడానికి కాదు, బలపరచడానికి వస్తుందని సింధుతాయి జీవితం నిరూపిస్తుంది.

2. సేవ చేయడానికి డబ్బు కంటే మనసు, సంకల్పం ముఖ్యమని తేలింది.

3. ఒక వ్యక్తి తలుచుకుంటే సమాజాన్నే మార్చవచ్చని ఆమె జీవితం ఒక కేస్ స్టడీగా నిలుస్తుంది.

4. ప్రేమకు రక్తసంబంధం అవసరం లేదని, సమానత్వమే నిజమైన మాతృత్వమని ఆమె నిరూపించారు.

7. ముగింపు

United International Journal of Multidisciplinary Research (UIJMR)
An International Peer-Reviewed and Refereed Multidisciplinary Journal
ISSN: 3048-6726 www.uijmr.in Impact Factor: 6.934 (SJIF) Vol-2,Issue-4 ;Dec),2025

"మనిషిగా పుట్టడం గొప్ప కాదు, మన వల్ల మరొకరి జీవితంలో వెలుగు నింపగలగడమే గొప్పతనం" అనే సిద్ధాంతాన్ని సింధుతాయి ఆచరణలో చూపారు. 2022 జనవరి 4న ఆమె మరణించినా, ఆమె కుమార్తె మమత, దత్తత కుమారుడు దీపక్ గైక్వాడ్ ద్వారా ఆ సేవ కొనసాగుతోంది. ఆమె జీవితం ఒక దీపం లాంటిది. తాను కాలుతూ వేలాది దీపాలను వెలిగించింది. నేటి విద్యార్థులు, పరిశోధకులు ఆమె జీవితాన్ని కేవలం చదవడం కాదు, ఆచరించాలి. అదే ఆమెకు నిజమైన నివాళి.

8. సూచనలు

- ప్రతి విద్యా సంస్థలో సింధుతాయి జీవితాన్ని పాఠ్యాంశంగా చేర్చాలి.
- అనాథ పిల్లల సంరక్షణలో ఆమె నమూనాను ప్రభుత్వ విధానాల్లో భాగం చేయాలి.
- బాలికా విద్య, మహిళా సాధికారతపై మరింత పరిశోధన జరగాలి.

ఉపయుక్త గ్రంథాలు / ఆధారాలు:

సింధుతాయి సపకల్ జీవిత చరిత్ర మరియు పురస్కారాల వివరాలు
'మీ సింధుతాయి సపకల్ బోల్తేయ్' మరాఠీ చిత్రం
భారత ప్రభుత్వ పద్మశ్రీ, నారీ శక్తి పురస్కారాల జాబితా